



నగరంలోని 35వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ చాడగొండ బుచ్చిరెడ్డి


నగరంలో ప్రచారం చేస్తున్న ఆటో కార్మిక సంక్షేమ సంఘం నాయకులు

# గంగులను గెలిపించాలి

- కరీంనగర్ నియోజకవర్గ వ్యాప్తంగా బీఆర్‌ఎస్ శ్రేణుల ప్రచారం
- కారు గుర్తుకే ఓటేయ్యాలని విజ్ఞప్తి


కరీంనగర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ ఆస్ట్రేలియా శాఖ సభ్యులు

కార్పొరేషన్, నవంబర్ 23: కరీంనగర్‌లో బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్‌కు మద్దతుగా బీఆర్ ఎస్ శ్రేణులు జోరుగా ప్రచారం చేస్తున్నారు. నగరంలోని 33, 44, 35, 22, 24, 18, 19, 38, 16వ డివిజన్లలో గురువారం కార్పొరేటర్లు, బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటికీ వెళ్లి గత పదేళ్ల కాలంలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు, బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో అంశాలను ప్రజలకు వివరించి, ఓటు అభ్యర్థించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ నాయకులు మాట్లాడుతూ, నగరంలో గత పదేళ్లలో ఎప్పుడు లేనంతగా అభివృద్ధి జరిగిందన్నారు. మంత్రి గంగుల కమలాకర్ రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ. వేల కోట్ల నిధులు తీసుకువచ్చి నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దారన్నారు. గతంలో ఏ ప్రభుత్వాలు కూడా నగరాభివృద్ధి కోసం ఈ స్థాయిలో నిధులు మంజూరు చేయలేదన్నారు. రాష్ట్రంలో రెండో గొప్ప నగరంగా తీర్చిదిద్దేందుకు మంత్రి గంగుల ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికే ఐటీ టవర్, ప్రభుత్వ మెడికల్ కళాశాలను తీసుకువచ్చారన్నారు. కేబుల్ బ్రిడ్జి ఇప్పటికే ప్రజలకు అందుబాటులోకి వచ్చిందని, మానేరు రివర్ ఫ్రంట్ పనులు కూడా త్వరలోనే పూర్తవుతాయని తెలిపారు. అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే గంగుల కమలాకర్‌ను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్, బీజేపీలకు ఓటు వేస్తే అభివృద్ధి నిలిచిపోతుందన్నారు. ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్ చాడగొండ బుచ్చిరెడ్డి, ఆటో కార్మిక సంఘం నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, మద్దెల రాజేందర్, బండారి సంపత్, నరసింహ, తిరుపతి, సత్యనారాయణ, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్‌ఎస్ ఆస్ట్రేలియా నాయకుల ప్రచారం

కరీంనగర్‌లో బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్‌ను గెలిపించాలని పార్టీ ఆస్ట్రేలియా శాఖ నాయకులు నగరంలోని పలు ప్రాంతాల్లో ప్రచారం చేశారు. నగరంలోని ఒకటో డివిజన్‌లో గల తీగలగుట్టపల్లి ప్రాంతంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓటు అభ్యర్థించారు. పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో కరీంనగర్ ఎంతో అభివృద్ధి సాధించిందని పేర్కొన్నారు. నగరాభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్న గంగులను గెలిపించాలన్నారు. ఇతర పార్టీలను నమ్మితే తెలంగాణ సమైక్య పాలనలో ఎదుర్కొన్న అరిగోస తప్పదని హెచ్చరించారు. ప్రస్తుతం సాగుతున్న అభివృద్ధి మరింత వేగంగా ముందుకు సాగాలంటే కేసీఆర్‌ను మరోసారి సీఎం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. బీఆర్‌ఎస్‌కు ఓటు వేసి గంగుల కమలాకర్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ ఆస్ట్రేలియా శాఖ అధ్యక్షుడు కాసర్ల నాగేందర్‌రెడ్డి, నాయకుడు దాసరి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ రూరల్, నవంబర్ 23: మండలంలోని తీగలగుట్టపల్లి, చంద్రపురికాలనీ, మాణికేశ్వరి ఆలయం వీధి, ఎలబోతారం, చామనపల్లి, దుబ్బపల్లి, గోపాల్‌పూర్, దుర్శేడ్, నగునూర్, జూబ్లీనగర్, చెర్లభూత్కూర్ గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ప్రచారం చేశారు. తీగలగుట్టపల్లిలో కొమ్ము భూమయ్య, దాసరి సాగర్, చామనపల్లిలో తాళ్లపల్లి ఎల్లాగౌడ్, సాయి కృష్ణ, దుబ్బపల్లిలో పబ్బతి రంగారెడ్డి, లింగంపల్లి రాజు, ఎలబోతారంలో చల్ల లింగారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, గౌతం రెడ్డి, సంజీవరెడ్డి, బుచ్చల కొమురయ్య, అశోక్, లక్ష్మారెడ్డి, బీఆర్‌ఎస్ యూత్ అధ్యక్షుడు శ్రీనివాస్, దుర్శేడ్ గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీరామోజు తిరుపతి, నాయకులు సుంకిశాల సంపత్‌రావు, తోట తిరుపతి, రాజ్‌కమల్, చామనపల్లిలో ఎంపీపీ తిప్పర్తి లక్ష్మయ్య, బోగొండ ఐలయ్య, చెర్లభూత్కూర్‌లో గ్రామ శాఖ అధ్యక్షుడు కూర శ్యాంసుందర్‌రెడ్డి, ఎంపీటీసీ బుర్ర తిరుపతి గౌడ్, మహేశ్, గాజుల హరికృష్ణ, పొలగాని గట్టయ్య, కరుణాకర్, విష్ణు, శ్రీనివాస్, సాయికృష్ణ, పుట్ట రాజు, మహేశ్, బోగ రాజ్‌కుమార్, తాడిచెర్ల రాజు, ఎన్ మహేశ్, గోపాల్‌పూర్‌లో తోట వేణు, బెజ్జంకి అంజయ్య, తోట రమేశ్, కొండయ్య, రమేశ్, ముస్కు మల్లారెడ్డి, చేగుర్తిలో ఆలయ కమిటీ చైర్మన్ నేరెళ్ల అశోక్, అరుణ, రాజయ్య, కొమురయ్య, ఆంజయ్య, జూబ్లీనగర్‌లో రుద్ర రాము, మునీరెడ్డి, వెంకటేశ్వర్లు, చంద్రయ్య పాల్గొన్నారు.

కొత్తపల్లి, నవంబర్ 23: కరీంనగర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు, కుటుంబ సభ్యులు ప్రచారం చేస్తున్నారు. కొత్తపల్లి పట్టణంలో జీకే యూత్ గౌరవాధ్యక్షుడు గంగుల ప్రదీప్, మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి బీఆర్‌ఎస్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. అలాగే, నాగులమల్యాల గ్రామంలో బీఆర్‌ఎస్ యువత మండల ప్రధాన కార్యదర్శి గోదల నరేశ్ ఆధ్వర్యంలో నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి మంత్రి గంగుల కమలాకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. మల్కాపూర్ గ్రామంలో కరీంనగర్ యూత్ విభాగం ప్రధాన కార్యదర్శి గంగాధర చందు, యూత్ గ్రామాధ్యక్షుడు భరత్ ఆధ్వర్యంలో గడప గడపకూ వెళ్లి ప్రచారం చేశారు. ప్రచారంలో నాయకులు అరుణ్, నవీన్, అంకూస్, నవీన్, విక్రం, రాజేశం, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉత్సవమూర్తులకు స్నపనం

కమాన్‌చౌరస్తా, నవంబరు 23: జిల్లా కేంద్రంలోని కట్టరాంపూర్ అభయాంజనేయస్వామి ఆలయంలో జరుగుతున్న తృతీయ వార్షికోత్సవాల్లో భాగంగా గురువారం దుర్గామాతతో పాటు సీతారామచంద్రస్వామి ఉత్సవ మూర్తులకు స్నపనం, అలంకారం వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఈవో నాగారపు శ్రీనివాస్, అర్చకులు కొమ్మెర రవిశర్మ, తాడూరి సుగుణాకర్, భక్తులు పాల్గొన్నారు.

## నేటి నుంచి అయ్యప్ప ఆలయంలో భిక్ష, అల్పాహారం

కమాన్‌చౌరస్తా, నవంబరు 23: నగరంలోని భగత్‌నగర్ జడ్పీ క్వార్టర్స్ ఆవరణలోని అయ్యప్ప ఆలయంలో శుక్రవారం నుంచి జనవరి 8వ తేదీ వరకు ఉదయం తేనీరు, మధ్యాహ్నం భిక్ష, రాత్రి అల్పాహారం ఆలయం పక్షాన దాతలు, భక్తుల సహకారంతో నిర్వహిస్తున్నట్లు ఈవో కొస్న కాంతారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ రూపేణ విరాళాలు అందించే దాతలు, భక్తులు ఆలయంలో అర్చక, సిబ్బందిని సంప్రదించి రసీదు పొందాలని కోరారు.

## ముగిసిన బ్రహ్మోత్సవాలు

కమాన్‌చౌరస్తా, నవంబరు 23: వావిలాలపల్లిలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో రెండు రోజులుగా జరుగుతున్న 26వ వార్షిక బ్రహ్మోత్సవాలు గురువారం ముగిశాయి. ఉదయం పూర్ణాహుతి, కుంభప్రోక్షణ, చక్రస్నానం నిర్వహించారు. సాయంత్రం, రాత్రి శ్రీపుష్పయాగం, ద్వాదశారాధన, సప్తావరణములు, ధ్వజావరోహణ, క్షేత్రపాలకబలి, ఏకాంతసేవ చేశారు. కార్యక్రమాల్లో ఆలయ కమిటీ బాధ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## వీఐఎస్‌ల పంపిణీ పరిశీలన


ఓటరుకు వీఐఎస్ ఇస్తున్న డీఈవో పమేలా సత్పతి

కలెక్టరేట్, నవంబర్ 23: ఓటర్లను చైతన్యపర్చడంతో పాటు పోలింగ్ రోజున ఓటరు సులువుగా పోలింగ్ కేంద్రానికి చేరుకునేలా రూపొందించిన ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్పుల పంపిణీ విధానాన్ని జిల్లా ఎన్నికల అధికారి పమేలా సత్పతి గురువారం నగరంలో పరిశీలించారు. మంకమ్మతోట ప్రాంతంలో బీఎల్‌వో ఓటరు స్లిప్పులు పంపిణీ చేస్తుండగా అక్కడికి వెళ్లిన ఆమె బీఎల్‌వో వద్ద ఉన్న వీఐఎస్‌లు తనిఖీ చేశారు. అనంతరం సంబంధిత ఓటర్లకు వాటిని అందజేస్తూ, ఓటు హక్కు తప్పనిసరి వినియోగించుకోవాలని సూచించారు. డీఈవో వెంట డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ స్వరూపారాణి, ఇతర అధికారులు ఉన్నారు.

## మహిళా రిజర్వేషన్ బిల్లులో ఓబీసీల వాటా ప్రకటించాలి

తెలంగాణచౌక్, నవంబర్ 23: కేంద్ర ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ బిల్లులో ఓబీసీల వాటా ప్రకటించాలని ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ గజ్జల కాంతం డిమాండ్ చేశారు. నగరంలోని పద్మనాయక కల్యాణ మండపంలో గురువారం నిర్వహించిన ప్రజా సంఘాల ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఎస్టీ, బీసీ, మైనార్టీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలన్నారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షుడు సముద్రాల అజయ్, మహిళా అధ్యక్షురాలు లత, మాల మహానాడు రాష్ట్ర నాయకురాలు యనమల మంజుల, ఆనందరావు పాల్గొన్నారు.


కొత్తపల్లి: నాగులమల్యాలలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ యూత్ నాయకులు


కొత్తపల్లి: పట్టణంలో ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు, గంగుల ప్రదీప్


కొత్తపల్లి: మల్కాపూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ యువజన విభాగం నాయకులు


కరీంనగర్ రూరల్: తీగలగుట్టపల్లిలో ఓటు అభ్యర్థిస్తున్న కొమ్ము భూమయ్య, తదితరులు


కరీంనగర్ రూరల్: ఎలబోతారంలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


కరీంనగర్ రూరల్: చామనపల్లిలో...